## దివంగత మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు






ఐ ఎన్ బి టైమ్స్ : తిరుపతి క్రైమ్ ప్రతినిధి, అక్టోబర్ 7

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు, చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి ఆయన స్వగ్రామం నారా వారి పల్లెలో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబు, తల్లి భువనేశ్వరి కుటుంబ సభ్యుల మధ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సమేతంగా రామ్మూర్తి నాయుడు స్మృతి వనం వద్ద ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తనయుడు నారా లోకేష్ బాబు, భువనేశ్వరి, కుటుంబ సమేతంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు, పలువురు అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నందమూరి కుటుంబ సభ్యులతో పాటు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పార్టీ అధ్యక్షులు, హాజరయ్యారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన



ఐ ఎన్ బి టైమ్స్ దాచేపల్లి ప్రతినిధి ఆగస్టు 7

దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి సచివాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించిన దాచేపల్లి తహసిల్దార్ గోగసాని శ్రీనివాస్ , నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, కమిషనర్,,ఆర్ ఐ శరత్ ఆపరేటర్ రమేష్, సాంబయ్య.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్ర పుల్లయ్య, సొసైటీ నారాయణ, శ్రీరాములు, రఫీ, తుల్లా, సచివాలయమ్ వీఆర్వో మాధవి, సెక్రెటరీ అనిత, విఆర్ఓ రమేష్, పోతుల యలమంద, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడికి నిరసన...

- ఇది గవాయిపై దాడి కాదు.. దేశం
- పై దాడి... రాజ్యాంగం పై దాడి...
- నిరసన తెలియజేస్తూ

ధర్నా చేపట్టిన దళిత సంఘాలు...

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 7....దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయిపై నిన్న జరిగిన దాడి యత్నం పై నిరసిస్తూ దళిత సంఘాలు ధర్నాకు దిగాయి.ఇందులో భాగంగా గోకవరం మండల కేంద్రంలో దళిత సంఘాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రతిఘటిస్తామని హెచ్చరికలు చేస్తూ ధర్నాకు దిగారు. ధర్నాలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు అనేది రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని దేశంలోని పౌరులకు దిశా నిర్దేశం చేస్తూ అందరికీ న్యాయం చేస్తుందని అలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ బి ఆర్ గవాయి పైనే సాక్షాత్తు కోర్టు ప్రాంగణంలోనే షూ విసిరి దాడికి యత్నం జరిగింది అంటే నిజంగా సదరు ఘటనపై దేశం సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయంటే సామాన్య ప్రజలకు ఇక రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఈ పరిణామాలతో దేశ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుత ున్నార న్నారు.





ముఖ్యంగా దాడికి యత్నం చేసిన లాయర్ రాకేష్ చేసిన వ్యాఖ్యలను దేశంలోని లౌకికవాదులు తీవ్రం గా తప్పుపడుతున్నారన్నారు. ఈ విషయంపై మాట్లాడుతూ ముందు సనాతన ధర్మంపై విస్తృత ప్రచారం జరగాలని సదరు సనాతన ధర్మంలో ప్రజల మధ్య వైరుధ్యాలు, వైశ్యామ్యాలకు కారణమైన అనేక అంశాలు కులాలు , మతాల పట్ల అంత రాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తే సనాతన ధర్మం లోని కొన్ని అంశాలు పట్ల ప్రజలు ఎంత భయాందోళనలకు గురి అయ్యి అసహ్యం చుకుం టున్నారు అనే విషయం తెలుస్తుందన్నారు. ఈ విషయం సనాతన వాదులు అందరూ గ్రహించాలని మాట్లాడారు.

ఈ దుశ్చర్యకు కారణం కేవలం కుల దుర అహంకారం అని జస్టిస్ గవాయ్ దళితుడు కాబట్టే ఈ దుర్ఘటనకు పాల్పడ్డారని మున్ముందు సనాతన ధర్మం పేరుతో, మరొక ధర్మం పేరుతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలి స్తవస్తుందని, ఈ విష యాన్ని అందరూ గ్రహించాలని హెచ్చరించారు..

## ఉరుములు - మెరుపులతో వర్షం పేట వీధులు జలమయం





ఎన్ బి టైమ్స్ : సూళ్లూరుపేట ప్రతినిధి, అక్టోబర్ 7 మంగళవారం ఉరుములు- మెరుపులతో కూడిన వర్షంతో సూళ్లూరుపేట ప్రధాన వీధులు జలమయంగా మారాయి. దీంతో రోడ్డుపై వెళ్ళే వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. వర్షం వస్తే చాలు హెూలీ క్రాస్ అండర్ పాస్ బ్రిడ్జి నుండి వినాయకుని గుడి సెంటర్ వరకు ఇరువైపులా ఉన్న రోడ్డు నీటితో నిండిపోయి స్విమ్మింగ్ ఫుల్ గా తయారవుతుంది. దీనికి మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యమే కారణం అంటున్నారు వాహనదారులు.

రోడ్డు ఎత్తులో లేకపోవడం, ఇరువైపులా ఉన్న డ్రైనేజీ కాలువలు ఆక్రమణలకు గురి కావడంతో వర్షపు నీరు ఎటూ వెళ్లక రోడ్డుపై నిలిచిపోతుంది. భారీ వర్షాలు వస్తే వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేక పోతుంది, పాదచారులు, బడి పిల్లలు ఆ నీటిలోనే నడుచుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇకనైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పేట ప్రజల కోరుతున్నారు.

## పక్షులు మన నేస్తాలే.. వాటిని కాపాడుకుందాం...!!!



ఐ ఎన్ బి టైమ్స్: సూళ్లూరుపేట ప్రతినిధి, అక్టోబర్ 7

అవి విదేశీ పక్షులైన, స్వదేశీ పక్షి జాతులైన అన్నీ మన నేస్తాలే వాటిని వేటగాళ్ల నుండి కాపాడుకుందామని అటవీ శాఖలు పనిచేసిన మాజీ ఉద్యోగి జయ చంద్ర విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొందరు గిరిజనులు సూళ్లూరుపేటలోని కాళ్ళంగి నదీ తీరంలో ఉచ్చులు పని పక్షులను పట్టుకొని వెళుతున్న సంఘటనను చూసి వారిని వెంబడించి కొన్ని పక్షులను మాత్రం వారి చెర నుండి విడిపించాడు. ఉచ్చులను స్వాధీనం చేసుకుని, వారిని వెంబడించగా పరుగులు తీసి పరారయ్యారు. పక్షులు కూడా

ప్రకృతిలో ఆహ్లాదాన్నిచే చిన్నపాటి జీవులు, వాటిని భక్షించడం కన్నా. రక్షించడం మన బాధ్యతని గుర్తు చేశారు.

జరిగిన సంఘటనను డీఎఫ్ఓ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లకు సమాచారం అందించారు. అందరం కూడా మన ప్రాంతంలో సంచరించే విదేశీ, స్వదేశీ పక్షులను కాపాడుకోవాలని ఆయన సందేశంగా అందరికీ తెలియజేశారు.

## రంప ఎర్రంపాలెంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు...



ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 7...

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్ ఇచ్చిన పిలుపుమేరకు గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో గ్రామ దేవత సోమాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శతాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి తొలుత సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హెగ్డే వార్, గురూజీ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి, కాషాయ ధ్వజాన్ని ప్రతిష్టించి ధ్వజ ప్రణామం చేసి, సభా కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధాన వక్త భారత వికాస పరిషత్ దక్షిణాది రాష్ట్రాల ప్రధాన కార్యదర్శిధూళిపాళ్ల పురుషోత్తమ శాస్త్రి మాట్లాడుతూ 1925 విజయదశమి రోజున మహారాష్ట్రలో నాగపూర్ లో డాక్టర్ జి కేవలం 13 మంది సభ్యులతో ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని దినదిన ప్రవర్ధమానమై ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దేశవ్యాప్తంగా వేలాది శాఖలు లక్షలాదిమంది స్వయం సేవకులు వేలమంది ప్రచారకులతో అనేక రంగాలలో సంఘ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసి దేశ ప్రగతిలో భాగస్వామ్యమైందని, దేశంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు అందించడంలో స్వయం సేవకులు ముందు నడుస్తారని ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా దేశం కోసం పనిచేసే సుశిక్షితులైన క్రమశిక్షణ కలిగిన నిబద్ధత కలిగిన కార్యకర్తల కృషివలన సంఘం బలీయమైన శక్తిగా ఎదిగిందని ,భవిష్యత్తులో శక్తివంతమైన భారతదేశ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ సంఘటన కార్యదర్శి చిక్కం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు సత్తి గోవింద్ రెడ్డి,ఆర్ఎస్ఎస్ కోరుకొండ కండ కార్యవాహ సూరి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకుడు మట్ట మంగరాజు, సత్తి వెంకటరెడ్డి, విహెచ్పి జిల్లా సత్సంగ ప్రముఖ్ కొరవటి సత్యనారాయణ, ధర్మప్రచార విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ప్రచార ప్రముఖు ఉంగరాల ఆది విష్ణు, విశ్రాంత ఉపాధ్యాయులు తొట్టా మల్లేశ్వరరావు, ఎస్ ఎస్ ఎఫ్ కన్వీనర్ ఏగి సాంబశివ, అరిశపు వీర్రాజు, ముద్దు లోవరాజు, కాకి రామకృష్ణ, జాజుల శ్రీను, పంతం సత్తిబాబు, పల్లంశెట్టి గంగరాజు, అంగారపు రాంబాబు, దాసరి నరసింహారావు, గొంతెన బాపిరాజు, నల్లల నాగేశ్వరరావు, కండేపల్లి శ్రీను, గోసంశెట్టి సూర్యనారాయణ, శీలం కృష్ణార్జునరావు, కసిరెడ్డి వీరభద్రం, గుండు బిల్లి సూరిబాబు, చిక్కం విజయభాస్కరరావు, కంబాల త్రిమూర్తులు, కాకర శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## న్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

హైదరాబాద్,అక్టోబరు7 ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు.

